గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర్ నారాయణ

సివిల్ మిస్లేనియస్ అప్పీల్ నెంబరు.349/2015

-

తీర్పు:

(తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి)

ఆర్బిట్రేషన్ అండ్ కన్ సిలియేషన్ యాక్ట్ 1996(సంక్షిప్తంగా "ది యాక్ట్")లోని సెక్షన్ 9 క్రింద 31-03-2015న వెలువడిన తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేసినప్పటికీ ఇరువురు న్యాయవాదులు సమ్మతించడంతో అంతిమంగా అప్పీలు విచారణ చేపట్టి తుది వాదనలు విన్న అనంతరం తీర్పు చేయడమైనది.

2. ఆర్బిట్రేషన్ ఓ.పి.నెంబరు.566/2015లో తేదీ.31-03-2015 న సివిల్ కోర్టు జారీ చేసిన తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వుల అమలును నిపిలివేయాలనికోరుతూ అప్పీలుదారు /రెండో ప్రతివాది ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేశాడు.

3. ప్రస్తుత ఒకటో ప్రతివాది ఆర్బిట్రేషన్ ఓ.పి.నెంబరు.566/2015, యాక్ట్ లోని సెక్షన్ 9 ప్రకారం అందులోని ఒకటవ మరియు రెండో ప్రతివాదులను ఆర్థిక హామీ పత్రాలు 15-01-2015 నాటికి వివాదంగా ఉన్న సొమ్ము మొత్తం రూ. 3,81,46,145/- దానికి (ఒకటో ప్రతివాదికి) అనుకూలంగా సమకూర్చాల్సిందిగా ఆదేశించాలని అభర్థిస్తూ పైన చెప్పబడిన ఓ.పి.ని దాఖలు చేశారు.వాదనల నిమిత్తం దిగువ కోర్టు విచారణ కేసును 15-04-2015కు లిస్టింగ్ చేస్తూ 31-03-2015న ప్రస్తుత అప్పీలుదారు మరియు రెండో ప్రతివాదులను ఉమ్మడిగా, సంయుక్తంగా అందులోని పిటిషనరు 15-01-2015 నాటి వరకు చేరిన రూ.3,81,46,145/- మొత్తానికి 72 గంటల కాలంలో ఆర్థిక హామీ పత్రాలను సమకూర్చవాల్సింది గాను, లేని పక్షంలో పిటిషన్ షెడ్యూల్ ఆస్తి జప్తు చేసేందుకు తగిన ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీ

చేసింది.ఆ ఉత్తర్వులు అందగానే పస్తుత అప్పీలుదారు ఒకటో ప్రతివాది క్లెయిమ్ సురక్షితంగా ఉండేందుకు కనిష్ట నిలువగా రూ.3,81,46,145/– సొమ్ము మొత్తాన్ని బ్యాంక్ ఖాతాలో ఉంచేలా అంగీకార పత్రమొక దానిని దిగువ కోర్టులో దాఖలు చేశాడు.

4. ఈ అప్పీలులో అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ డి.పవన్ కుమార్ కి ప్రాతినిధ్యం వహిస్తూ శ్రీ యస్.నిరంజన్ రెడ్డి వాదనలను వినిపించాడు. అప్పీలుదారు మరియు ప్రస్తుత ఒకటో ప్రతివాదికి మధ్యన ఆర్బిట్రేషన్ క్లాజ్ లో కూడిన ఒప్పందం లాంటిదేమీ లేదని, అందువల్ల యాక్ట్ లోని సెక్షన్ 9 ప్రకారం దాఖలు చేసిన ఈ పిటిషన్ విచారణార్హం కాదని వెల్లడించాడు. విద్యావంతుడైన న్యాయవాది ఇంకా వాదనలు వినిపిస్తూ ఒప్పందం కేవలం ఒకటవ మరియు రెండో ప్రతివాదుల మధ్యన కుదుర్చుకున్నది మాత్రమేనని విజ్ఞప్తి చేశాడు.

5. అందుకు భినంగా ఒకటో ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ అప్పీలుదారు మరియు ఒకటో ప్రతివాది మధ్యన ప్రత్యక్ష ఒప్పందమేదీ లేనప్పటికి, ప్రస్తుత అప్పీలుదారు సూచన మేరకు మాత్రమే ఒకటవ, రెండో ప్రతివాదులు సదరు ఒప్పందం కుదుర్చుకున్నారని వివిధ సమావేశాలలో నమోదయిన వివరాలు తెలియజేస్తునాయి. ఆ దృష్ట్యా, ఒకటో ప్రతివాది దాఖలు చేసిన పిటిషన్ యాక్ట్ లోని సెక్షన్ 9 ప్రకారం నిర్వహించదగినదేనంటూ నివేదించాడు. విద్యావంతుడైన న్యాయవాది ఇంకా వాదనలు వినిపిస్తూ వివిధ సమావేశాలలో మినిట్స్ బుక్ లో నమోదయిన నిర్ణయాల ప్రకారం కూడా యాక్ట్ లోని 9 కింద అప్పీలుదారుకు వ్యతిరేకముగా కూడా పిటిషన్ నిర్వహించవచ్చునంటూ నివేదించాడు.

6. ఇక్కడ ఉత్తర్వులు త్వరితంగా 31-03-2015న వెలువడడం, ప్రస్తుత అప్పీలుదారు ఒకటో ప్రతివాది క్లెయిమ్ చేసిన రూ.3,81,46,145-/ ప్రకారం ముందే దిగువ కోర్టులో అంగీకార ప్రమాణ దాఖలు చేయడం గమనార్హం. సవాలు చేయబడిన 31-03-2015న తేదీన ఉత్తర్వులు వెలువరించే సమయంలో అప్పీలుదారు వాదనను వినకపోవడం మరియు సదరు ఉత్తర్వులననుసరించి ఒకటో ప్రతివాది క్లెయిమ్ చేసిన దాని పైన వడ్డీ పదిలపరచే విధంగా అంగీకారపత్రం ఇప్పటికే దాఖలు చేసినందు వల్ల, పిటిషన్ లోని యోగ్యతల్ని లోతుగా విచారించాల్సిన అవసరం కనిపించడం లేదని ఈ కోర్టు భావించడమైనది.

7. పైన పేర్కొన్న కారణాల వలన అప్పీలును పరిష్కరించడం సముచితమని మేము భావిస్తూ పైన చెప్పిన ఓ.పి.లో కౌంటర్ దాఖలుచేయాల్సిందిగా అప్పీలుదారును సూచిస్తూ, కౌంటర్ కాపీని ఒకటో ప్రతివాదికి ఈ రోజు నుంచి వారం రోజుల్లోగా అందించవల్సిందిగా ఆదేశిస్తున్నాము.

సదరు కౌంటర్ అఫిడవిట్ దాఖలు పరచిన తర్వాత, 11వ అదనపు చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ ఆర్బిట్రేషన్ ఓ.పి.నెంబరు. 566/2015ను ఈ ఉత్తర్వుల ప్రతి అందిన తేదీ నుంచి నాలుగు వారాల్లో అప్పీలుదారు మరియు ప్రతివాదుల వాదనలను వినేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని సూచిస్తూ కేసు విచారణను జాప్యం చేయడానికి అనుమతించకుండా పరిష్కరించవలసిందిగా ఆదేశిస్తున్నాము.

8. పైన పేర్కొన్నబడిన ఆదేశాలకు లోబడి ఈ సివిల్ మిలేనియస్ అప్పీలు పరిష్కరించడమైనది. ఆ క్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

న్యాయమూర్తి, ఆర్.సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి ఎ.శంకర నారాయణ.

తేదీ.17.06.2015.